# మోహన్ భగవత్ పర్యటన ఏర్పాట్లు పరిశీలన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10:

ఆర్ ఎస్ ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఈ నెల 11న నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కందకుర్తి పర్యటనకు హాజరు కానున్న నేపథ్యంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అధికారులతో కలిసి ఆయన పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. కందకుర్తిలో కొనసాగుతున్న తుది ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, అధికారులకు సూచనలు చేశారు. మోహన్ భగవత్ పర్యటనలో భద్రతా పరంగా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బహిరంగ సభకు వచ్చే వారు వాహనాలను పార్కింగ్ చేసుకునేందుకు ఎంపిక చేసిన స్థలంలో ఏర్పాట్లు, సభా ప్రాంగణం, బారికేడ్లు తదితర వాటిని కలెక్టర్ పరిశీలించారు. ఆర్ ఎస్ ఎస్ చీఫ్ భద్రతకు పకడ్బందీ బందోబస్తును ఏర్పాటు చేయాలని, ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. సభా స్థలి వద్ద అన్ని వసతులతో కూడిన అంబులెన్స్, అగ్నిమాపక శకటం, వైద్య బృందం అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఏసీపీ శ్రీనివాస్, తహసీల్దార్ శ్రవణ్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

### పెర్కిట్ మహిళా ప్రాంగణం ఉదంతంపై కలెక్టర్ ఆగ్రహం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10:

పెర్కిట్ మహిళా ప్రాంగణంలో ఇటీవల చోటుచేసుకున్న సంఘటనను కలెక్టర్ ఇలా త్రిపాఠి తీవ్రంగా పరిగణిస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ పి.ఇందిర శుక్రవారం సాయంత్రం కలెక్టర్ ను కలిసి జరిగిన సంఘటన గురించి తెలియజేశారు. గత మార్చి నెల 02 వ తేదీ నుండి 31వ తేదీ వరకు బ్యూటిషియన్ కోర్సులో బాలికలు, యువతులకు మహిళా ప్రాంగణంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ కోర్సులో శిక్షణ అందించిన తాత్కాలిక ఇన్ స్ట్రక్టర్ గా కొనసాగిన స్నేహ, బాలికలు, యువతుల ఫోటోలు, ఫోన్ నెంబర్లను సతీష్ అనే వ్యక్తికి పంపించిందని అన్నారు. దీంతో సతీష్ కొంతమంది యువతులకు ఫోన్ లు చేసి, వాట్సప్ చాటింగ్ ల ద్వారా వేధింపులకు గురి చేశాడని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. బాధిత యువతులు ఈ విషయాన్ని గురువారం రోజున తమ దృష్టికి తేగా, పోలీసులకు ఫిర్యాదు చేసి ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయించామని తెలిపారు. ఈ ఉదంతంపై కలెక్టర్ తీవ్రంగా స్పందించారు. ఈ తరహా చర్యలను ఎంతమాత్రం ఉపేక్షించబోమని, బాధ్యులైన వారిపై జిల్లా యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. పెర్కిట్ మహిళా ప్రాంగణంలో శిక్షణ పొందిన యువతులను వేధించిన ఘటనను తీవ్రంగా పరిగణిస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ తరహా ఘటనలు జిల్లాలో ఎక్కడ కూడా పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామని అన్నారు.

# వర్షా కాల సమస్యలపై ముందస్తు చర్యలు




నిజామాబాద్ రూరల్ సిరికొండ, ఏప్రిల్ 10:

సిరికొండ మండల కేంద్రంలో ప్రతి సంవత్సరం వర్షాకాలం రాగానే ఎస్సీ వాడ, నెహ్రూ గల్లి ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో గ్రామ సర్పంచ్ మల్లెల సాయిచరణ్ ముందస్తు చర్యలు చేపట్టారు. వర్షాలు ప్రారంభమయ్యేలోపే సమస్యలను గుర్తించి, పరిష్కారానికి కృషి చేయడం విశేషంగా నిలిచింది.డ్రైనేజీ కాలువల్లో పేరుకుపోయిన చెత్త, మట్టి, ముళ్ళపొదలను తొలగిస్తూ జేసీబీ సహాయంతో శుభ్రపరిచే పనులు ప్రారంభించారు. నీటి ప్రవాహం సాఫీగా జరిగేలా కాలువలను విస్తరించి, ఎక్కడైనా అడ్డంకులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. దీంతో వర్షపు నీరు నిల్వ ఉండకుండా సులభంగా బయటకు వెళ్లే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.ఈ చర్యల వల్ల గతంలో ఎదురైన ఇబ్బందులు తగ్గే అవకాశముందని గ్రామస్థులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఎస్సీ కాలనీ, నెహ్రూ గల్లి ప్రాంతాల్లో వరద నీరు చేరకుండా నివారించేందుకు ఈ పనులు ఎంతో ఉపయోగపడతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందుగానే చర్యలు తీసుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు సర్పంచ్ మల్లెల సాయిచరణ్ తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సౌకర్యం కోసం ఇలాంటి పనులు నిరంతరం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొని పనులను సమన్వయం చేస్తూ సహకరించారు.

# ఇందల్వాయిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



ఇందల్వాయి, ఏప్రిల్ 10 :

మండల కేంద్రంలోని ఇందల్వాయి సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం అధికారికంగా ప్రారంభించారు. సహకార సంఘం సీఈఓ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కల్పించిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. ఏ గ్రేడ్ ధాన్యం: రూ. 2,389 (క్వింటాకు) బి గ్రేడ్ ధాన్యం: రూ. 2,369 (క్వింటాకు) ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లోకాని గంగమణి గంగారాం, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, మాజీ సొసైటీ చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్, ఎన్ డి సి సి బి డైరెక్టర్ కోరట్పల్లి ఆనంద్,పి.ఐ. సీ చైర్మన్ శ్రీమతి మయూరి,మాజీ సర్పంచ్ దశరథ్, వి డి సి అధ్యక్షుడు ఖాజాపురం మహేందర్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు సుదర్శన్, మోతిలాల్, నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# జి.జి. కళాశాలలో విద్యాప్రదర్శన

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10:

గిరిరాజు ప్రభుత్వ కళాశాలలో శుక్ర వారం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సాధించిన పురోగతి అం శాలను, ఎన్సిసి క్యాడేట్ల విజయాలను, డ్రిల్ ప్రదర్శనను, జిజ్ఞాస ప్రాజెక్టుల పరిశోధనల ప్రదర్శనను నిర్వహించడం జరిగిందని ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. రంగరత్నం తెలిపారు. అకాడమిక్ అంశాలతో పాటు, స్పోర్ట్స్, ఉన్నతవిద్యలో కళాశాల విద్యార్థు లు సాధించిన ర్యాంకులు, ఎన్.సీసీ. క్యాడెట్లు, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, సాధించిన వివిధ విజయాలను ప్రదర్శించడమైనదని ఆచార్య రంగరత్నం అన్నారు. విద్యార్థులు ప్రత్యేక దృష్టికోణంతో ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి అధి కారి లెఫ్టినెంట్ రామస్వామి, పి.ఆర్.ఓ. దండుస్వామి, జిజ్ఞాస కో ఆర్డినేటర్ ముత్తెన్న, ఫిజికల్ డైరెక్టర్ బాలమణి, ఏవో రామ్ కిషన్, సూపరింటెంట్ ఉదయభాస్కర్, అధ్యాపకులు చంద్రశేఖర్, కిరణ్ కుమార్ గౌడ్, వివేక్, పూర్ణ చంద్ర రావు, విద్యార్థులు, క్యాడెట్లు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా జీజీ కళాశాల సెమిస్టర్ పరీక్షలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10:

జి జి కళాశాల (స్వయం ప్రతిపత్తి) పరీక్షలు శుక్రవారం 6వ, సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలకు 827 విద్యార్థులకు గాను 15 మంది గైర్హాజరయ్యారు. 813 మంది విద్యార్థులు హాజరయ్యారు. 3వ సెమిస్టర్ బ్యాక్ లాగ్ పరీక్షలు 210 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని పరీక్షల నియంత్రణాధికారి భరత్ రాజ్, ఇంచార్జి ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్ రంగరత్నం తెలిపారు.

## మారుమూల ప్రాంతాలకు తాగునీటి సరఫరాపై దృష్టి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి , ఏప్రిల్ 10:

మారుమూల నివాస ప్రాంతాలకు సైతం రక్షిత మంచి నీటిని అందించేందుకు ఎడపల్లి మండలం జానకంపేట వద్ద ఏర్పాటు చేసిన ఆన్లైన్ బూస్టర్ సిస్టమ్‌ను కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం పరిశీలించారు. వ్యవస్థ పనితీరు, ప్రయోజనాలపై గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను అడిగి తెలుసుకున్నారు. చివరి ఆవాస ప్రాంతాలకు కూడా తాగునీరు చేరేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందని అధికారులు వెల్లడించారు. అనంతగిరి, పోచారం గ్రామాలకు తాగునీటి సరఫరా కోసం ఇలాంటి ఏర్పాట్లు చేపట్టే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు ఆదేశించారు. ప్రస్తుత వేసవిలో జిల్లాలో ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఆవాస ప్రాంతానికి రక్షిత మంచినీరు సరఫరా అయ్యేలా కట్టుదిట్టంగా పర్యవేక్షణ చేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈలు రాకేష్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## రంజిత్ నాయక్ తండాలో బోరుబావి నిర్మాణం ప్రారంభం



ఇందల్వాయి, ఏప్రిల్ 10 :

మండల పరిధిలోని రంజిత్ నాయక్ తండా గ్రామ పంచాయతీలో తాగునీటి సమస్య పరిష్కారానికి పంచాయతీ నిధులతో నూతన బోరుబావి నిర్మాణ పనులను శుక్రవారం ప్రారంభించారు. సర్పంచ్ రాజు నాయక్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తండాలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యల భాగంగా పంచాయతీ నిధులతో బోరు వేయిస్తున్నామని తెలిపారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పన ప్రధాన లక్ష్యంగా గ్రామపాలన కొనసాగుతోందని వెల్లడించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ లతా, సురేందర్ నాయక్, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ మారుతి నాయక్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నవీన్ గౌడ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సుదర్శన్ నాయక్, పంచాయతీ సెక్రెటరీ సౌమ్య, వార్డు సభ్యులు పాల్త్య లక్ష్మణ్ నాయక్, రతన్ సింగ్ నాయక్, సుజాత, తండా పెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థుల వేసవి ఇంటర్న్‌షిప్ విజయవంతం



నిజామాబాద్ రూరల్ సిరికొండ, ఏప్రిల్ 10 :

సిరికొండలోని పీ.ఎం. శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో నిర్వహించిన 10 రోజుల వేసవి ఇంటర్న్‌షిప్ విజయవంతంగా పూర్తయింది. వ్యవసాయం, మీడియా, వినోద విభాగాలకు చెందిన విద్యార్థులకు ప్రాయోగిక శిక్షణ అందించారు. అగ్రోస్ రైతు సేవా కేంద్రం, మైలారం, ఫ్రెండ్స్ ఫోటో స్టూడియోల్లో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు వ్యవసాయం, కస్టమర్ వ్యవహారం, డిజిటల్ మీడియా, కంటెంట్ సృష్టి వంటి నైపుణ్యాలను సాధించారు. ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి ఇంటర్న్‌షిప్ కేంద్రాలను సందర్శించి విద్యార్థుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం విజయవంతంగా పూర్తయిందని తెలిపారు.

## సిరికొండ సర్పంచుల ఫోరం సమావేశం



నిజామాబాద్ రూరల్ సిరికొండ, ఏప్రిల్ 10 :

సిరికొండ మండల సర్పంచుల ఫోరం సమావేశం శుక్రవారం సిరికొండలో నిర్వహించారు. గ్రామాలలో ఎదురవుతున్న సమస్యలపై విస్తృతంగా చర్చించగా, ముఖ్యంగా వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం. కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సర్పంచులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని మండల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడినట్లు తెలిపారు. దీనికి అధికారులు సానుకూలంగా స్పందించి త్వరలోనే కేంద్రాలను ప్రారంభిస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.అదేవిధంగా రూరల్ ఎమ్మెల్యే ఆర్. భూపతి రెడ్డిపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి చేసిన నిరాధార ఆరోపణలను సిరికొండ సర్పంచుల ఫోరం తీవ్రంగా ఖండించింది.భవిష్యత్తులో ఇలాంటి ఆరోపణలు చేయకూడదని పత్రికా ముఖంగా హెచ్చరించారు.

## రావుట్లలో బ్రిడ్జి నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు



నిజామాబాద్ రూరల్ సిరికొండ, ఏప్రిల్ 10:

నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం రావుట్ల గ్రామంలోని రాజరాజేశ్వర ఆలయం సమీపంలో కొత్తబ్రిడ్జి నిర్మాణానికి సురేష్ రెడ్డి ఎంపీ నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరయ్యాయని రావుట్ల సర్పంచ్ ప్రకటనలో తెలిపారు. సుమారు 2.5 సంవత్సరాల క్రితం భారీ వర్షాలకు పాత బ్రిడ్జ కొట్టుకుపోవడంతో గ్రామస్తులు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను ఇటీవల గ్రామ జాతర సందర్భంగా స్థానికులు నాయకుల దృష్టికి తీసుకెళ్లగా, ఇచ్చిన హామీ మేరకు వెంటనే నిధులు మంజూరు చేయడం జరిగింది. దీంతో గ్రామ ప్రజలకు పెద్ద ఊరట లభించింది.త్వరలోనే కొత్త బ్రిడ్జ నిర్మాణ పనులు ప్రారంభం కానుండగా, ఇది పూర్తయితే గ్రామంలో రాకపోకలు సులభతరం కావడంతో పాటు భద్రత కూడా మెరుగుపడనుంది. ఈ నిర్ణయంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మున్సిపల్ కార్మికులకు వైద్య పరీక్షలు





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10:

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారంనిజాంబాద్ కార్పొరేషన్ పరిధిలో గల మున్సిపల్ కార్మికులందరికీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జీవనశైలి వ్యాధులు క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరాన్ని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు మున్సిపల్ కమిషనర్ దిలీప్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులందరూ వైద్య పరీక్షలు తప్పకుండా చేయించుకోవాలని, ఏ కార్మికుడు కూడా అనారోగ్యానికి గురి కావద్దని తెలిపారు డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు శారీరక పరిశుభ్రత పాటిస్తూ పోషకాహారం తీసు కోవాలని, ముఖ్యంగా గుండె జబ్బులు ,మధుమేహం, క్యాన్సర్ లాంటి జీవనశైలి వ్యాధులను ముందే గుర్తించి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలన్నారు. అదేవిధంగా క్షయ వ్యాధికి గురికాకుండా చక్కని పోస్కారం తీసుకోవాలని తెలియజేశారు. మున్సిపల్ కార్మికులందరికీ ఎక్స్రేల ద్వారా క్షయ నిర్ధారణ పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ దేవి నాగేశ్వరి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అవంతి , లక్ష్మణ్ నరేష్ శ్యామల క్షయ విభాగం సిబ్బంది పాల్గొన్నారు

## ప్రశాంతంగా జీజీ కళాశాల సెమిస్టర్ పరీక్షలు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10:**

జి జి కళాశాల (స్వయం ప్రతిపత్తి) పరీక్షలు శుక్రవారం 6వ, సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలకు 827 విద్యార్థులకు గాను 15 మంది గైర్హాజరయ్యారు. 813 మంది విద్యార్థులు హాజరయ్యారు. 3వ సెమిస్టర్ బ్యాక్ లాగ్ పరీక్షలు 210 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని పరీక్షల నియంత్రణాధికారి భరత్ రాజ్, ఇంచార్జి ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్ రంగరత్నం తెలిపారు.

## మారుమూల ప్రాంతాలకు తాగునీటి సరఫరాపై దృష్టి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి , ఏప్రిల్ 10:**

మారుమూల నివాస ప్రాంతాలకు సైతం రక్షిత మంచి నీటిని అందించేందుకు ఎడపల్లి మండలం జానకంపేట వద్ద ఏర్పాటు చేసిన ఆన్లైన్ బూస్టర్ సిస్టమ్‌ను కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం పరిశీలించారు. వ్యవస్థ పనితీరు, ప్రయోజనాలపై గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను అడిగి తెలుసుకున్నారు. చివరి ఆవాస ప్రాంతాలకు కూడా తాగునీరు చేరేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందని అధికారులు వెల్లడించారు. అనంతగిరి, పోచారం గ్రామాలకు తాగునీటి సరఫరా కోసం ఇలాంటి ఏర్పాట్లు చేపట్టే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు ఆదేశించారు. ప్రస్తుత వేసవిలో జిల్లాలో ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఆవాస ప్రాంతానికి రక్షిత మంచినీరు సరఫరా అయ్యేలా కట్టుదిట్టంగా పర్యవేక్షణ చేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈలు రాకేష్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## రంజిత్ నాయక్ తండాలో బోరుబావి నిర్మాణం ప్రారంభం



**ఇందల్వాయి, ఏప్రిల్ 10 :**

మండల పరిధిలోని రంజిత్ నాయక్ తండా గ్రామ పంచాయతీలో తాగునీటి సమస్య పరిష్కారానికి పంచాయతీ నిధులతో నూతన బోరుబావి నిర్మాణ పనులను శుక్రవారం ప్రారంభించారు. సర్పంచ్ రాజు నాయక్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తండాలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యల భాగంగా పంచాయతీ నిధులతో బోరు వేయిస్తున్నామని తెలిపారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పన ప్రధాన లక్ష్యంగా గ్రామపాలన కొనసాగుతోందని వెల్లడించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ లతా, సురేందర్ నాయక్, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ మారుతి నాయక్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నవీన్ గౌడ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సుదర్శన్ నాయక్, పంచాయతీ సెక్రెటరీ సౌమ్య, వార్డు సభ్యులు పాల్త్య లక్ష్మణ్ నాయక్, రతన్ సింగ్ నాయక్, సుజాత, తండా పెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థుల వేసవి ఇంటర్న్‌షిప్ విజయవంతం



**నిజామాబాద్ రూరల్ సిరికొండ, ఏప్రిల్ 10 :**

సిరికొండలోని పీ.ఎం. శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో నిర్వహించిన 10 రోజుల వేసవి ఇంటర్న్‌షిప్ విజయవంతంగా పూర్తయింది. వ్యవసాయం, మీడియా, వినోద విభాగాలకు చెందిన విద్యార్థులకు ప్రాయోగిక శిక్షణ అందించారు. అగ్రోస్ రైతు సేవా కేంద్రం, మైలారం, ఫ్రెండ్స్ ఫొటో స్టూడియోల్లో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు వ్యవసాయం, కస్టమర్ వ్యవహారం, డిజిటల్ మీడియా, కంటెంట్ సృష్టి వంటి నైపుణ్యాలను సాధించారు. ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి ఇంటర్న్‌షిప్ కేంద్రాలను సందర్శించి విద్యార్థుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం విజయవంతంగా పూర్తయిందని తెలిపారు.

# మోహన్ భగవత్ పర్యటన ఏర్పాట్లు పరిశీలన



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10:**

ఆర్ ఎస్ ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఈ నెల 11న నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కందకుర్తి పర్యటనకు హాజరు కానున్న నేపథ్యంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అధికారులతో కలిసి ఆయన పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. కందకుర్తిలో కొనసాగుతున్న తుది ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, అధికారులకు సూచనలు చేశారు. మోహన్ భగవత్ పర్యటనలో భద్రతా పరంగా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బహిరంగ సభకు వచ్చే వారు వాహనాలను పార్కింగ్ చేసుకునేందుకు ఎంపిక చేసిన స్థలంలో ఏర్పాట్లు, సభా ప్రాంగణం, బారికేడ్లు తదితర వాటిని కలెక్టర్ పరిశీలించారు. ఆర్ ఎస్ ఎస్ చీఫ్ భద్రతకు పకడ్బందీ బందోబస్తును ఏర్పాటు చేయాలని, ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. సభా స్థలి వద్ద అన్ని వసతులతో కూడిన అంబులెన్స్, అగ్నిమాపక శకటం, వైద్య బృందం అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఏసీపీ శ్రీనివాస్, తహసీల్దార్ శ్రవణ్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

### పెర్కిట్ మహిళా ప్రాంగణం ఉదంతంపై కలెక్టర్ ఆగ్రహం

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10:**

పెర్కిట్ మహిళా ప్రాంగణంలో ఇటీవల చోటుచేసుకున్న సంఘటనను కలెక్టర్ ఇలా త్రిపాఠి తీవ్రంగా పరిగణిస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ పి.ఇందిర శుక్రవారం సాయంత్రం కలెక్టర్ ను కలిసి జరిగిన సంఘటన గురించి తెలియజేశారు. గత మార్చి నెల 02 వ తేదీ నుండి 31వ తేదీ వరకు బ్యూటిషియన్ కోర్సులో బాలికలు, యువతులకు మహిళా ప్రాంగణంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ కోర్సులో శిక్షణ అందించిన తాత్కాలిక ఇన్ స్ట్రక్టర్ గా కొనసాగిన స్నేహ, బాలికలు, యువతుల ఫోటోలు, ఫోన్ నెంబర్లను సతీష్ అనే వ్యక్తికి పంపించిందని అన్నారు. దీంతో సతీష్ కొంతమంది యువతులకు ఫోన్ లు చేసి, వాట్సప్ చాటింగ్ ల ద్వారా వేధింపులకు గురి చేశాడని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. బాధిత యువతులు ఈ విషయాన్ని గురువారం రోజున తమ దృష్టికి తేగా, పోలీసులకు ఫిర్యాదు చేసి ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయించామని తెలిపారు. ఈ ఉదంతంపై కలెక్టర్ తీవ్రంగా స్పందించారు. ఈ తరహా చర్యలను ఎంతమాత్రం ఉపేక్షించబోమని, బాధ్యులైన వారిపై జిల్లా యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. పెర్కిట్ మహిళా ప్రాంగణంలో శిక్షణ పొందిన యువతులను వేధించిన ఘటనను తీవ్రంగా పరిగణిస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ తరహా ఘటనలు జిల్లాలో ఎక్కడ కూడా పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామని అన్నారు.

# వర్షా కాల సమస్యలపై ముందస్తు చర్యలు



**నిజామాబాద్ రూరల్ సిరికొండ, ఏప్రిల్ 10:**

సిరికొండ మండల కేంద్రంలో ప్రతి సంవత్సరం వర్షాకాలం రాగానే ఎస్సీ వాడ, నెహ్రూ గల్లి ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో గ్రామ సర్పంచ్ మల్లెల సాయిచరణ్ ముందస్తు చర్యలు చేపట్టారు. వర్షాలు ప్రారంభమయ్యేలోపే సమస్యలను గుర్తించి, పరిష్కారానికి కృషి చేయడం విశేషంగా నిలిచింది.డ్రైనేజీ కాలువల్లో పేరుకుపోయిన చెత్త, మట్టి, ముళ్ళపొదలను తొలగిస్తూ జేసీబీ సహాయంతో శుభ్రపరిచే పనులు ప్రారంభించారు. నీటి ప్రవాహం సాఫీగా జరిగేలా కాలువలను విస్తరించి, ఎక్కడైనా అడ్డంకులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. దీంతో వర్షపు నీరు నిల్వ ఉండకుండా సులభంగా బయటకు వెళ్లే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.ఈ చర్యల వల్ల గతంలో ఎదురైన ఇబ్బందులు తగ్గే అవకాశముందని గ్రామస్థులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఎస్సీ కాలనీ, నెహ్రూ గల్లి ప్రాంతాల్లో వరద నీరు చేరకుండా నివారించేందుకు ఈ పనులు ఎంతో ఉపయోగపడతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందుగానే చర్యలు తీసుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు సర్పంచ్ మల్లెల సాయిచరణ్ తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సౌకర్యం కోసం ఇలాంటి పనులు నిరంతరం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొని పనులను సమన్వయం చేస్తూ సహకరించారు.

# ఇందల్వాయిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ఇందల్వాయి, ఏప్రిల్ 10 :**

మండల కేంద్రంలోని ఇందల్వాయి సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం అధికారికంగా ప్రారంభించారు. సహకార సంఘం సీఈఓ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కల్పించిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. ఏ గ్రేడ్ ధాన్యం: రూ. 2,389 (క్వింటాకు) బి గ్రేడ్ ధాన్యం: రూ. 2,369 (క్వింటాకు) ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లోకాని గంగమణి గంగారాం, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, మాజీ సొసైటీ చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్, ఎన్ డి సి సి బి డైరెక్టర్ కోరట్పల్లి ఆనంద్,పి.ఐ. సీ చైర్మన్ శ్రీమతి మయూరి,మాజీ సర్పంచ్ దశరథ్, వి డి సి అధ్యక్షుడు ఖాజాపురం మహేందర్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు సుదర్శన్, మోతిలాల్, నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# జి.జి. కళాశాలలో విద్యాప్రదర్శన

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10:**

గిరిరాజు ప్రభుత్వ కళాశాలలో శుక్ర వారం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సాధించిన పురోగతి అం శాలను, ఎన్సిసి క్యాడెట్ల విజయాలను, డ్రిల్ ప్రదర్శనను, జిజ్ఞాస ప్రాజెక్టుల పరిశోధనల ప్రదర్శనను నిర్వహించడం జరిగిందని ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. రంగరత్నం తెలిపారు. అకాడమిక్ అంశాలతో పాటు, స్పోర్ట్స్, ఉన్నతవిద్యలో కళాశాల విద్యార్థు లు సాధించిన ర్యాంకులు, ఎన్.సీసీ. క్యాడెట్లు, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, సాధించిన వివిధ విజయాలను ప్రదర్శించడమైనదని ఆచార్య రంగరత్నం అన్నారు. విద్యార్థులు ప్రత్యేక దృష్టికోణంతో ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి అధి కారి లెఫ్టినెంట్ రామస్వామి, పి.ఆర్.ఓ. దండుస్వామి, జిజ్ఞాస కో ఆర్డినేటర్ ముత్తెన్న, ఫిజికల్ డైరెక్టర్ బాలమణి, ఏవో రామ్ కిషన్, సూపరింటెంట్ ఉదయభాస్కర్, అధ్యాపకులు చంద్రశేఖర్, కిరణ్ కుమార్ గౌడ్, వివేక్, పూర్ణ చంద్ర రావు, విద్యార్థులు, క్యాడెట్లు పాల్గొన్నారు.

## సిరికొండ సర్పంచుల ఫోరం సమావేశం



**నిజామాబాద్ రూరల్ సిరికొండ, ఏప్రిల్ 10 :**

సిరికొండ మండల సర్పంచుల ఫోరం సమావేశం శుక్రవారం సిరికొండలో నిర్వహించారు. గ్రామాలలో ఎదురవుతున్న సమస్యలపై విస్తృతంగా చర్చించగా, ముఖ్యంగా వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం. కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సర్పంచులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని మండల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడినట్లు తెలిపారు. దీనికి అధికారులు సానుకూలంగా స్పందించి త్వరలోనే కేంద్రాలను ప్రారంభిస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.అదేవిధంగా రూరల్ ఎమ్మెల్యే ఆర్. భూపతి రెడ్డిపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి చేసిన నిరాధార ఆరోపణలను సిరికొండ సర్పంచుల ఫోరం తీవ్రంగా ఖండించింది.భవిష్యత్తులో ఇలాంటి ఆరోపణలు చేయకూడదని పత్రికా ముఖంగా హెచ్చరించారు.

## రావుట్లలో బ్రిడ్జి నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు



**నిజామాబాద్ రూరల్ సిరికొండ, ఏప్రిల్ 10:**

నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం రావుట్ల గ్రామంలోని రాజరాజేశ్వర ఆలయం సమీపంలో కొత్తబ్రిడ్జి నిర్మాణానికి సురేష్ రెడ్డి ఎంపీ నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరయ్యాయని రావుట్ల సర్పంచ్ ప్రకటనలో తెలిపారు. సుమారు 2.5 సంవత్సరాల క్రితం భారీ వర్షాలకు పాత బ్రిడ్జ్ కొట్టుకుపోవడంతో గ్రామస్తులు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను ఇటీవల గ్రామ జాతర సందర్భంగా స్థానికులు నాయకుల దృష్టికి తీసుకెళ్లగా, ఇచ్చిన హామీ మేరకు వెంటనే నిధులు మంజూరు చేయడం జరిగింది. దీంతో గ్రామ ప్రజలకు పెద్ద ఊరట లభించింది.త్వరలోనే కొత్త బ్రిడ్జ్ నిర్మాణ పనులు ప్రారంభం కానుండగా, ఇది పూర్తయితే గ్రామంలో రాకపోకలు సులభతరం కావడంతో పాటు భద్రత కూడా మెరుగుపడనుంది. ఈ నిర్ణయంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మున్సిపల్ కార్మికులకు వైద్య పరీక్షలు





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారంనిజాంబాద్ కార్పొరేషన్ పరిధిలో గల మున్సిపల్ కార్మికులందరికీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జీవనశైలి వ్యాధులు క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరాన్ని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు మున్సిపల్ కమిషనర్ దిలీప్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులందరూ వైద్య పరీక్షలు తప్పకుండా చేయించుకోవాలని, ఏ కార్మికుడు కూడా అనారోగ్యానికి గురి కావద్దని తెలిపారు డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు శారీరక పరిశుభ్రత పాటిస్తూ పోషకాహారం తీసు కోవాలని, ముఖ్యంగా గుండె జబ్బులు ,మధుమేహం, క్యాన్సర్ లాంటి జీవనశైలి వ్యాధులను ముందే గుర్తించి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలన్నారు. అదేవిధంగా క్షయ వ్యాధికి గురికాకుండా చక్కని పోస్కారం తీసుకోవాలని తెలియజేశారు. మున్సిపల్ కార్మికులందరికీ ఎక్స్రేల ద్వారా క్షయ నిర్ధారణ పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ దేవి నాగేశ్వరి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అవంతి , లక్ష్మణ్ నరేష్ శ్యామల క్షయ విభాగం సిబ్బంది పాల్గొన్నారు

